# అవినీతిని తరిమేద్దాం

జిల్లా కలెక్టర్ సత్య శారద
ఏసీబీ పోస్టర్ ఆవిష్కరణ

04




అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5


మంగళవారం 03, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :255 | పేజీలు :05


# ఇసుక క్వారీల్లో విజిలెన్స్ తనిఖీలు



- ముందుగానే అందిన సమాచారం
- క్వాంటిటీ పెట్టని అధికారులు

03



02

# టార్గెట్ గోల్డ్!

## బంగారంపైనే దొంగల నజర్

- నగదు కంటే నగలపైనే మోజు
- గతనెల 19న రాయపర్తి బ్యాంక్‌లో దోపిడీ
- 19 కిలోల బంగారు ఆభరణాలు చోరీ..
- ఉమ్మడి జిల్లాలో పెరిగిపోతున్న చైన్‌స్నాచింగ్‌లు
- వరుస దొంగతనాలతో భయాందోళనలో ప్రజలు
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న చోరీలు..

సీసీ కెమెరాలున్నాయన్న భయంలేదు. పట్టుబడతామన్న బెరుకులేదు. దొంగలు యథేచ్ఛగా పనికానిచ్చేస్తున్నారు. ఎప్పుడు వస్తారో.. ఎలా వస్తారో తెలియదు. తాళ మేసిన బ్యాంకును, ఇంటిని ఎలా కొల్లగొడుతున్నారో అర్థం కాదు. సినిమా రేంజ్‌లో ప్లాన్ చేసి అందినకాడికి దోచుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో వరుసగా దొంగతనాలు పెరుగుతుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరుగుతున్న చోరీలు పోలీసులకు సవాల్ విసురుతున్నాయి. అయితే ఇటీవల జరుగుతున్న చోరీల్లో దొంగలు ప్రధానంగా బంగారు నగలపైనే దృష్టిపెడుతున్నట్లు తెలుస్తోంది. గోల్డ్‌కు విలువ పెరుగుతుందనో.. లేక ఎత్తుకెళ్లడం, భద్రపర్చడం ఈజీ అనో.. కారణమేదైనా నగదు కంటే నగలనే టార్గెట్ చేస్తున్నారు కేటుగాళ్లు. గతనెల 19న వరంగల్ జిల్లా రాయపర్తి మండలకేంద్రంలో బ్యాంక్ దోపిడీ నుంచి ఇటీవల జరుగుతున్న చోరీలన్నీ ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. - అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి



# కారులో డెడ్‌బాడీ

- కాళ్లు, చేతులు కట్టేసి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దారుణ హత్య
- వరంగల్ రంగంపేటలో కలకలం..
- మృతుడు హనుమకొండకు చెందిన వెలిగేటి రాజమోహన్‌గా గుర్తింపు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ నందిరాంనాయక్
- కేసు దర్యాప్తు చేస్తున్న మట్టెవాడ పోలీసులు..
- నిందితుల కోసం రంగంలోకి ప్రత్యేక టీంలు..

04

వరంగల్‌లో దారుణం చోటుచేసుకుంది. ఏపీ జీవీబీ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కిరాతకంగా హత మార్చిన ఘటన కలకలం రేపుతోంది. కాళ్లు, చేతులను తాళ్లు, ఇనుప గొలుసులతో కట్టేసి ఆయన కారులోనే హత్య చేశారు. అనంతరం కారును వరంగల్ భద్రకాళి గుడి సమీపంలోని రంగంపేట ఏరియాలో వదిలివెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం అటుగా వెళ్లిన కొందరు స్థానికులు కారులో డెడ్ బాడీని గుర్తించి మట్టెవాడ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, మట్టెవాడ సీఐ గోపి, ఇతర పోలీస్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికుల ద్వారా వివరాలు సేకరించారు. - అక్షరదర్బార్, వరంగల్



# ఎయిర్ పోర్ట్ పై ఆప్టికల్ సర్వే

## ఢిల్లీ నుంచి వరంగల్ కు నిపుణుల బృందం

జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డా సత్య శారద ఆధ్వర్యంలో మంగళవారం ఎయిర్ పోర్ట్ సమీక్ష సమావేశం జరిగింది. ఆర్కిటెక్ట్ డీజీఎం మల్లిక, ఏజీఎం సివిల్ ఇంజనీర్ జి నటరాజ్, శ్రీనివాస్ భార్గవ్ లతో పాటు వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ పనులపై ఆప్టికల్ సర్వే నిర్వహించడానికి నిపుణుల బృందం ఢిల్లీ నుంచి వచ్చిందని, ఆ బృందం ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాలను ఆప్టికల్ సర్వే నిర్వహించడమైందని జిల్లా కలెక్టర్ చెప్పారు. –అక్షర దర్బార్, వరంగల్



# టార్గెట్ గోల్డ్!

- బంగారంపైనే దొంగల నజర్
- నగదు కంటే నగలపైనే మోజు
- గతనెల 19న రాయపర్తి బ్యాంక్‌లో దోపిడీ
- 19 కిలోల బంగారు ఆభరణాలు చోరీ..
- ఉమ్మడి జిల్లాలో పెరిగిపోతున్న చైన్‌స్నాచింగ్‌లు
- వరుస దొంగతనాలతో భయాందోళనలో ప్రజలు
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న చోరీలు..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: సీసీ కెమెరాలున్నాయన్న భయంలేదు. పట్టుబడతామన్న బెరుకులేదు. దొంగలు యథేచ్ఛగా పనికానిచ్చేస్తున్నారు. ఎప్పుడు వస్తారో, ఎలా వస్తారో తెలియదు. తాళమేసిన బ్యాంకును, ఇంటిని ఎలా కొల్లగొడుతున్నారో అర్థంకాదు. సినిమా రేంజ్‌లో ప్లాన్ చేసి అందినకాడికి దోచుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో వరుసగా దొంగతనాలు పెరుగుతుండ టంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరుగుతున్న చోరీలు పోలీసులకు సవాల్ విసురుతు న్నాయి. అయితే ఇటీవల జరుగుతున్న చోరీల్లో దొంగలు ప్రధానంగా బంగారు నగలపైనే దృష్టిపెడు తున్నట్లు తెలుస్తోంది. గోల్డ్‌కు విలువ పెరుగుతుండటో.. లేక ఎత్తుకెళ్లడం, భద్రపర్చడం ఈజీ అనో.. కారణమే దైనా నగదు కంటే నగలనే టార్గెట్ చేస్తున్నారు కేటుగాళ్లు. గతనెల 19న వరంగల్ జిల్లా రాయపర్తి మండలకేంద్రంలో బ్యాంక్ దోపిడీ నుంచి ఇటీవల జరు గుతున్న చోరీలన్నీ ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి.

## 19 కిలోల బంగారం చోరీ..

వరంగల్ జిల్లా రాయపర్తిలోని ఎస్బీఐ బ్యాంకులో దోపిడీ వ్యవహారం కొలిక్కిరావడంలేదు. గతనెల 19న గుర్తు తెలియని దుండగులు సినీ ఫక్కీలో భారీ చోరీకి పాల్పడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలారం, సీసీ కెమెరాల వైర్లను కత్తిరించి, కిటికీ గ్రిల్స్ తొలగించి 1 లాకర్ను గ్యాస్ కట్టర్ సహాయంతో తెరిచి 19 కిలోల బంగారు ఆభరణాలు (సుమారు రూ.15 కోట్ల విలువ ) అపహరించు కుపోయారు. ఎలాంటి ఆధారాలు దొరక్కుండా, సీసీ కెమెరాల హార్డ్‌డిస్క్‌ను సైతం ఎత్తుకెళ్లిపోయారు. 14 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలిస్తున్నా ఇప్పటి వరకు దొంగలు దొరకలేదు.

## వరుస ఘటనలు..

- ఈనెల 1న ఆదివారం వరంగల్ మట్టెవాడలో చైన్‌స్నాచింగ్ జరిగింది. మట్టెవాడకు చెందిన వృద్ధురాలు ఉదయం ఆరు గంటలకు తన ఇంటి ఎదుట ముగ్గు వేస్తుండగా ఓ వ్యక్తి వచ్చి మెడలోని బంగారు చైన్ లాగాడు. ఈక్రమంలో ఇద్దరి మధ్య పెనుగులాట జరిగింది. కొద్దిసేపటికి చైన్ లాక్కొని దొంగ పరారయ్యాడు. దీంతో వృద్ధురాలికి గాయాలుకాగా దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితురాలి బంధువుల నుంచి వివరాలు సేకరించారు. సీసీ పుటేజీ ఆధారంగా చైన్‌స్నాచర్‌ను పట్టుకుంటామని ఏసీపీ తెలిపారు.
- గతనెల 12న హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని భావుపేట క్రాస్‌లోని ఎల్లాపూర్ గ్రామంలో తాళంవేసి ఉన్న ఇంటిని దొంగలు టార్గెట్ చేశారు. తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న రూ. 10 లక్షల నగదుతోపాటు రూ. 1.80 లక్షల విలువైన బంగారు ఆభరాలను ఎత్తుకెళ్లారు.
- కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 17న అన్నరీ కాలనీలోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఈ చోరీలో దొంగలు రూ. 13.60 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు.
- గతనెల 21న మామునూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొల్లికుంటలో పార్క్‌చేసిన జేసీబీని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీని విలువ సుమారు రూ. 18 లక్షలు ఉంటుందని బాధితులు పేర్కొన్నారు.
- గతనెల 22న కాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో దొంగలు ఓ ఇంట్లోకి చొరబడి బీరువా పగులగొట్టారు. అందులో ఉన్న రూ. 14. 89లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు.
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ వైన్ షాప్‌లో శుక్రవారంరాత్రి చోరీ జరిగింది. షట్టర్ తాళాలు పగలగొట్టి షాప్‌లోకి వెళ్లి అందులో ఉన్న రూ.45 వేల నగదుతోపాటు, విలువైన మద్యాన్ని, సీసీ పుటేజ్ హార్డ్ డిస్క్‌ను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు.
- గతనెల 14న దుగ్గొండి మండలం గిర్నిబావిలో చైన్‌స్నాచింగ్ జరిగింది. మహిళ మెడలోంచి బంగారు ఆభరణాలు దొంగిలించగా.. వారంలోపే నిందితులను దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టుకున్నారు. దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.



రోగితో మాట్లాడుతున్న రంగయ్య

## తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

**పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య**

అక్షర దర్బార్,తొర్రూరు : తొర్రూరు డివిజన్ కేంద్రంలో కొనసాగుతున్న 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ సంఘం నాయకులు సందర్శించి సర్వే నిర్వ హించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ...వైద్యం కోసం వచ్చిన రోగులకు కనీసం మంచినీరు, మూత్రశాల సౌకర్యం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది వైద్య సేవలు అందించకుండా కాలయాపన చేస్తోందని, ఫలితంగా పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు పోవాల్సి వస్తోందని మండిపడ్డారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని తొర్రూరు వంద పడకల హాస్పిటల్ లో సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి ధారావత్ సంతోష్, మురళి, నవీన్ పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ ఆర్సీ మండల అధ్యక్షుడుగా మహేందర్



అక్షర దర్బార్ మల్హర్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ కమ్యూనిటీ మండల అధ్యక్షుడిగా కొయ్యూర్ గ్రామానికి చెందిన వేల్పుల మహేందర్ ను నియమించి, నియామక పత్రాన్ని మంగళవారం అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దుండ్ర కుమార్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మంత్రి రాకేష్ కు మహేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌హెచ్ ఆర్సీ బలోపేతం చేయడానికి, ప్రజా సమస్య లపై తనవంతుగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

# కన్నులపండుగగా అష్టాభిషేకాలు

**అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయం**

**20వ రోజుకు మహా అన్నప్రసాదం**

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి చేపట్టిన అష్టాభిషేకాలు కన్నులపండుగగా జరిగాయి. మహాదివ్య పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా ట్రస్ట్ బాధ్యులు మాదరపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షి కోత్సవం సందర్భంగా మహాదివ్య పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు.

## 20వ రోజుకు మహా అన్నప్రసాదం

24వ మండల పూజ మహోత్సవాలలో భాగంగా శనివారం నాటికి మహా అన్నప్రసాద కార్యక్రమం 20 వ రోజుకు చేరు కున్నది. కాగా అన్నదాతలుగా మాదారపు రాజ్యలక్ష్మి చంద్ర శేఖర్, ఇరుకు స్వరూప కోటేశ్వర్ రావు, మాదారపు సరస్వతి రవీందర్, మహాదేవ ఇండస్ట్రీస్ యాజమాన్యం పాలకుర్తి శ్రీనివాస్, రాజ్ కుమార్, వేమిశెట్టి రమాదేవి శ్రీనివాస్, ఓమా సంధ్యారాణి కరుణాకర్,డికొండ చంద్రకళ సమ్మయ్య, వీరమనేని శ్రీలత నారాయణరావులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఉపాధ్య క్షులు ఇరుకు కోటేశ్వరరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరా ముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి, తక్కళ్లపల్లి యుగంధర్ రావు, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు వజినపెల్లి శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,భూపతి లక్ష్మీనారాయణలు,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,భరత్ కుమార్,పూల శ్రీధర్,భీరం రవీందర్ రెడ్డి, జూన్నూరి చంద్రమౌళి, గురుస్వాములు సంజీవరావు,బొట్ల నాగరాజు, యాదగిరి,రాయసాబ్,అంకూస్ గౌడ్, రాము పాల్గొన్నారు.



పంచామృత అభిషేకం చేస్తున్న స్వాములు



ప్రదక్షిణలు చేస్తున్న స్వాములు

## ఇసుక క్వారీల్లో
# విజిలెన్స్ తనిఖీలు

- ముందుగానే అందిన సమాచారం
- క్వాంటిటీ పెట్టని అధికారులు

అక్షరదర్బార్, మహాదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని కొన్ని ఇసుక క్వారీల్లో విజిలెన్స్ మైనింగ్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. అయితే ముందుగానే సమాచారం తెలుసుకున్న అధికారులు అలర్ట్ అయ్యారు. దీంతో క్వారీల్లో ఇసుక క్వాంటిటీని పెట్టలేదని తెలిసింది. కొంతకాలంగా విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక క్వారీలు ఒకేసారి ఆగిపోవడంతో పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. కాగా, విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్న విషయం బయటకి పొక్కకుండా క్వారీల యజమానులు, అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక లారీలు కూడా ఎక్కడివి అక్కడే ఆగిపోయాయి.

### - ఇలా వచ్చి అలా పోయారు...?

ఇసుక క్వారీల తనిఖీలకు విజిలెన్స్ అధికారులు ఇలా



వచ్చి అలా వెళ్లిపోయారని క్వారీల వద్ద లేబర్ చర్చించుకోవడం వినపడింది. అయితే విజిలెన్స్ మైనింగ్ అధికారులు మాత్రం క్వారీలో లారీని లోడ్, తూకం వేయించి అంతా కరెక్ట్ గానే ఉందని తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ప్రతినెల విజిలెన్స్ అధికారులకు, రవాణా శాఖలోని కొందరికి అవగాహన ప్రకారం ముట్టజెప్పాల్సిన మామూళ్లు కొన్ని క్వారీల యజమానులు అందించకపోవటం వల్లే ఈ తనిఖీలు జరిగాయా? అనే చర్చ స్థానికంగా సాగుతోంది.



శవయాత్ర నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## వర్గీకరణను అడ్డుకుంటే సహించేది లేదు

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్**

**వర్గీకరణ వ్యతిరేకుల దిష్టిబొమ్మతో శవయాత్ర**

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించేవారు భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించినట్లేనని మండిపడ్డారు. ఎమ్మెల్యే వివేక్ ని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తుడిచర్ల దుర్గయ్య, జిల్లెల నాగరాజు,ఆత్కూరి సారయ్య, మంథని రవితేజ, కొయ్యల భాస్కర్, లింగాల నిఖిల్, సాగర్, దేవేందర్, బానేష్ పాల్గొన్నారు.

## పరకాలలో మెగా హెల్త్ క్యాంపు

**ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి**

అక్షర దర్బార్, పరకాల : ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పరకాల పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత మెగా హెల్త్ క్యాంపును మంగళవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్య రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన హెల్త్ క్యాంపులో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు రూ.కోటి 8 లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి దివ్యాంగులను సన్మానించారు. 7, 8వ వార్డుల్లో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. కార్యక్రమంలో స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ , ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి పాల్గొన్నారు.




హెల్త్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట పట్టణంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు దొర్లినా, కొన్ని నమోదు కాకపోయినా వాటిని పున దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి శానిటేషన్ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ గుంటి రజిని, కమిషనర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ విజయ్ కుమార్, పెండెం లక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## ఉద్యమకారులు ఐక్యత చాటాలి

**తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సందెల సునీల్ కుమార్**

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ స్వరాష్ట్రం కోసం పని చేసిన ఉద్యమకారులు ఐక్యతగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సందెల సునీల్ కుమార్ అన్నారు. హనుమకొండలోని హరిత హోటల్లో మంగళవారం ఏర్పాటు చేసిన



మాట్లాడుతున్న సందెల సునీల్ కుమార్

ఉద్యమకారుల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం 2017లోనే ఉద్యమకారుల సంఘాన్ని స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మలి దశ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులంతా ఒకే వేదిక పైకి కలిసి రావాలనే టువంటి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం నాయకులు గుర్రం రఘు,అల్లా బాబు, కాశ బోయిన యాకన్న,ఇమ్మడి శెట్టి రవీందర్,గజ్జి సంతోష్,ముద్దసాని వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నరసింహా రెడ్డి, సమ్మన్న, కక్కెర్ల వెంకన్న,ఎడవెల్లి దండయ్య, ఓదెల సమ్మయ్య యాదవ్, కమ్మగాని రమేష్, శంకర్ రావు, కోదండరాం, తుప్పరి పరశురాములు, దూడ మొగిలి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలోని అటవీ ప్రాంతంలో పంట పొలాల రక్షణ నెపంతో వన్య ప్రాణుల కోసం పంట చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. విద్యుత్ ఉచ్చుల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. కొంతమంది వ్యక్తులు తమ పంట పొలాల కు రక్షణ నిమిత్తం కరెంట్ తీగలను ఉచ్చులుగా అమరుస్తున్నారని, దీంతో గతంలో కాటారం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్ చనిపోయారని, 4 రోజుల క్రితం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామ శివారులో గ్రామస్తుడు మేకల రవి చనిపోయారని గుర్తు చేశారు. ఇకపై ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చితే ఉపేక్షించేది లేదని నిందితులపై కేసులు నమోదు చేయడంతో పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు.



ఉడుత శివను పరామర్శిస్తున్న సోద అనిత రామకృష్ణ

## మున్సిపల్ చైర్ పర్సన్ పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుత శివ రోడ్డు ప్రమాదంలో గాయపడగా మంగళవారం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ పరామర్శించారు. ఆయనతో పాటు కౌన్సిలర్ ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.



## క్వారీల్లో ప్రజాపాలన విజయోత్సవాలు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలోని ఇసుక క్వారీల్లో ప్రజా పాలన వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏడాది కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వివరిస్తూ అధికారులు విజయోత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఆయా కార్యాలయాల్లో విజయోత్సవాలు జరుపుతున్నారు. కార్యక్రమంలో టీజీఎండీసీ ఉద్యోగులు కీర్తన్, నరేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా మంగళవారం జిల్లా 2 కే రన్ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



2కే రన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## నివాళులర్పించిన ఎమ్మెల్యే

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఆత్మహత్యకు పాల్పడిన ఎస్సై హరీష్ పార్థివ దేహానికి మంగళవారం వెంకటేశ్వర్లపల్లిలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు

- పంజాగుట్ట పీఎస్ లో కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు
- లక్ష తప్పుడు కేసులు పెట్టించినా భయపడను
- సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి ఫైర్



అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటికే పలువురిని దర్యాప్తు అధికారులు విచారించారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని పంజాగుట్ట పోలీసులకు చక్రధర్ ఫిర్యాదు చేశారు. దీంతో హరీష్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కేసు నమోదు చేశారు. సెక్షన్ 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు.

## భయపడను..

సీఎం రేవంత్‌రెడ్డి లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, తాను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టంచేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో సీఎంకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తేల్చిచెప్పారు. రేవంత్ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని హరీశ్‌రావు విమర్శించారు.

# కారులో డెడ్ బాడీ

- కాళ్లు, చేతులు కట్టేసి బ్యాంక్ ఉద్యోగి దారుణ హత్య
- వరంగల్ రంగంపేటలో కలకలం..
- మృతుడు హనుమకొండకు చెందిన వెలిగేటి రాజా మోహన్ గా గుర్తింపు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ నందిరాంనాయక్
- కేసు దర్యాప్తు చేస్తున్న మట్టెవాడ పోలీసులు..



అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లో దారుణం చోటుచేసుకుంది. ఏపీజీవీబీ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కిరాతకంగా హతమార్చిన ఘటన కలకలం రేపుతోంది. కాళ్లు, చేతులను తాళ్లు, ఇనుప గొలుసులతో కట్టేసి ఆయన కారులోనే హత్య చేశారు. అనంతరం కారును వరంగల్ భద్రకాళి గుడి సమీపంలోని రంగంపేట ఏరియాలో వదిలివెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం అటుగా వెళ్లిన కొందరు స్థానికులు కారులో డెడ్ బాడీని గుర్తించి మట్టెవాడ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, మట్టెవాడ సీఐ గోపి, ఇతర పోలీస్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికుల ద్వారా వివరాలు సేకరించారు. ఏపీ 36 క్యూ 1546 అనే నెంబర్ గల శాంత్రో కారులో డెడ్ బాడీ గుర్తించి, మృతుడిని హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి వెలిగేటి రాజమోహన్ (62)గా నిర్ధారణకు వచ్చారు. మృతుడి సోదరుడు రాజగోపాల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టీంలను పోలీసులు రంగంలోకి దింపారు.

## తెల్లవారుజామునే హత్య..?

రాజ మోహన్ తలపై మూడు చోట్లా, గొంతు సమీపంలో కత్తి గాట్లు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా రాజమోహన్‌ను తన కారులోనే హత్య చేసి, మంగళవారం తెల్లవారుజామున 3.49 గంటల ప్రాంతంలో ఆ కారును రంగంపేటలో పార్క్ చేసి ఓ వ్యక్తి వెళ్లిపోయిన దృశ్యాలన్నీ పక్కనే ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలో రికార్డు కాగా.. పోలీసులు ఆ రికార్డును స్వాధీనం చేసుకున్నారు. అందులో ఓ వ్యక్తి బ్లాక్ స్వెట్టర్ ధరించి కారు వద్ద నుంచి వెళ్తున్నట్టు గుర్తించారు. అతడే హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నారు. రాజా మోహన్ ను ఎవరు హత్య చేసి ఉంటారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతుడు రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కావడంతో ఎవరైనా సుపారీ ఇచ్చి మర్డర్ చేయించి ఉంటారా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# అవినీతిని తరిమేద్దాం

- జిల్లా కలెక్టర్ సత్య శారద
- ఏసీబీ పోస్టర్ ఆవిష్కరణ

అక్షరదర్బార్, వరంగల్: అవినీతిని తరిమేద్దాం. దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకండి. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ పని చేయుటకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించండి అని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని కోరారు.


కర పత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆమె ఏసీబీ వారి కరపత్రం, పోస్టర్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ వరంగల్ రేంజ్ డీఎస్పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ



అక్షర దర్బార్, మహాదేవపూర్ : పి ఎల్ జి ఏ వారోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోకుండా పోలీసులు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మండల కేంద్రంలోని బొమ్మపూర్ క్రాస్ వద్ద ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానం వచ్చిన వ్యక్తుల వివరాలు సేకరించి వదిలిపెట్టారు.

# ఆగని అక్రమ మైనింగ్

- ధ్వంసం అవుతున్న ఇండ్ల పైకప్పు రేకులు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు



అక్షరదర్బార్, శాయంపేట : నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్వారీల వల్ల తమకు నష్టం వాటిల్లుతుందని బాధితులు తమ గోడు వెల్లబోసుకుంటున్నా అక్రమ మైనింగ్ ఆగటం లేదు. కొన్ని క్వారీల యజమానులు 'తమ దారి రహదారి' అనే రీతిలో అక్రమ మైనింగ్ ను జోరుగా సాగిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో అక్రమ మైనింగ్ 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా సాగించిన బడా వ్యక్తులు కొందరు పెద్ద మొత్తంలో సంపాదించుకున్నట్లు ప్రచారంలో ఉంది. వాస్తవానికి మైనింగ్ నిర్వహించాలంటే నిర్వాహకులు అనేక అనుమతులను పొందాల్సి ఉంది. భూగర్భ గనులు, జల వనరులు, అటవీ, పర్యావరణ, రెవెన్యూ, విద్యుత్, రహదార్ల, వన్యప్రాణులు, దేవాదాయ, వాణిజ్య పన్నులు, తూనికలు, కొలతలు తదితర శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలి. కానీ, మండలంలో నిర్వహిస్తున్న కొన్ని మైనింగ్ ల్లో ప్రభుత్వం నుంచి అనుమతులు లేవని సమాచారం. వివిధ శాఖల నుంచి అనుమతులు పొందినా మైనింగ్ నిర్వహించే ప్రాంతాల్లోని ఇళ్లకు, ప్రజలకు, గ్రామాలకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ముందస్తుగా ఆయా గ్రామాల పరిధిలో ప్రజా వేదికలు నిర్వహించాలి. ప్రజల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు పొందాలి. ఇలాంటివేమీ లేకుండానే మైనింగ్ ను కొనసాగుతున్నట్లు తెలుస్తుంది.

## - బ్లాస్టింగ్ తో ఇంటి పైకప్పులు ధ్వంసం

మండలంలోని వాగు ఆవతల ప్రగతి పేరుతో గల ఓ గ్రామంలోని మైనింగ్ లో బ్లాస్టింగ్ వల్ల సమీపంలోని ఇళ్ల పైకప్పు రేకులు పగులుతున్నాయని బాధితులు 'అక్షరదర్బార్' కు చెప్పారు. సదరు మైనింగ్ యజమానికి బ్లాస్టింగ్ వల్ల తమ ఇళ్ల పైకప్పు రేకులు ధ్వంసమైనాయని చెప్పగా ఆయన మీరు ఎవరికి చెప్పకుంటారో చెప్పుకోండి. మాకు ఏమీ కాదని పేర్కొన్నట్లు బాధితులు ఆవేదన వెలిబుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనింగ్ యజమాని మండలంలోని ఓ ప్రజాప్రతినిది అండ చూసుకుని ఇష్టం వచ్చినట్లు అక్రమ మైనింగ్ చేశాడని, తను ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టు వ్యవరించాడని, ప్రభుత్వం మారిన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని ప్రజలు తెలిపారు.

# ముహూర్తం ఫిక్స్..

- ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శ్రీకారం
- 6 నుంచి గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక
- ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు
- రేషన్ కార్డు నిబంధన లేదని స్పష్టంచేసిన సర్కార్
- మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు
- కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో పర్యటన



అక్షరదర్బార్, కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈనెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 5 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ఇది వరకే స్పష్టం చేసింది.





అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సుధారాణి, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, కలెక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ అశ్విని

# రూ.3.40 కోట్లతో అభివృద్ధి పనులు

- సీసీ రోడ్లు, మురుగు కాలువ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ సుధారాణి
- బాలాజీ నగర్ జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభం

అక్షరదర్బార్, హన్మకొండ: గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ. 3 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను మేయర్ గుండు సుధారాణి మంగళవారం ప్రారంభించారు. సీసీ రోడ్లు, మురుగు కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా రూ. 67 లక్షల వ్యయంతో నిర్మించిన బాలాజీ నగర్ జంక్షన్ సుందరీకరణ అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదతోపాటు బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తదిరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీకి చెందిన రేవెల్లి రమేష్ ( 35)ఆటో డ్రైవర్ అను వ్యక్తి తన భార్య సృజన తనతో గొడవపడి వారం రోజుల క్రితం పుట్టింటికి వెళ్లిందని మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం మరణించినాడని అతని బావ కేతిరి పోశాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు భూపాలపల్లి పోలీసులు తెలిపారు

# పోస్టుమార్టం రిపోర్టు అందించండి

- మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలి
- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- ములుగు ఎన్ కౌంటర్ పై విచారణ
- కుటుంబ సభ్యులకు మావోయిస్టుల మృతదేహాలు అప్పగింత

అక్షరదర్బార్, వరంగల్: ములుగు జిల్లా ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను మంగళవారం పోలీసులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఏటూరునాగారం ఆస్పత్రి మార్చురీలో నిన్న వరంగల్ కేఎంసీ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ హైకోర్టులో నేడు విచారణ జరిగింది. ములుగు ఎన్‌కౌంటర్ తదుపరి చర్యలు, పోస్టుమార్టం రిపోర్టును అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌పై ఈరోజు విచారణ జరిపిన న్యాయస్థానం మల్లయ్య మృతేదహాన్ని గురువారం వరకు భద్రపరచాలని ఆదేశించింది. మిగిలిన మృతదేహాలను కుటుంబసభ్యులకు అందించాలని చెప్పింది. తదుపరి విచారణను గురువారం (డిసెంబర్ 5)కు వాయిదా వేసింది.



## హైడ్రాకు రూ.50 కోట్లు..

- ఆఫీస్ నిర్వహణ, వాహనాల కొనుగోలుకు నిధులు మంజూరు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం

అక్షరదర్బార్, హైదరాబాద్: హైడ్రాకు రేవంత్ సర్కారు సపోర్ట్ పెంచింది. ఇన్నాళ్లు విశేష అధికారాలు ఇచ్చిన ప్రభుత్వం.. తాజాగా భారీగా నిధులు కేటాయించింది. హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆఫీసు నిర్వహణ, వాహనాల కొనుగోలు.. కూల్చివేతల చెల్లింపుల కోసం భారీగా నిధులు మంజూరు చేసినట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. హైడ్రాకు నిధుల కేటాయింపుపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్క్ స్థలాలు కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో హైడ్రాను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

### పాలాభిషేకం..

హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిత్రపటానికి శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు పాలాభిషేకం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో కబ్జాకు గురైన పార్కును హైడ్రా కాపాడిందని కాలనీవాసులు చెబుతున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన 2 రోజుల్లోనే తమకు న్యాయం జరిగిందంటూ.. పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు చెప్పారు.



## పంచాయతీ కార్యదర్శికి ప్రశంసా పత్రం

అక్షర దర్బార్, శాయంపేట : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు అత్యధిక పని దినాలు కల్పించినందుకు మంగళవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్లో మైలారం పంచాయతీ కార్యదర్శి గందె రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ అరికిల్ల సుమన్ లు ప్రశంస పత్రం అందుకున్నారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ చేతుల మీదుగా కార్యదర్శి రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్ లు ప్రశంస పత్రం అందుకున్నారు. ఉపాధి హామీలో అత్యధిక పని దినాలకు వెళ్లిన జోగంపల్లి గ్రామానికి చెందిన కౌటం లక్ష్మీనారాయణ ప్రశంస పత్రం అందుకున్నారు.